Reg. No. M. 3152.

14 పేజీలు, అణా

ప్రతిగ్రామం పత్రికలో నిండాలె. ప్రతిఒక్కరు చదువు కోవాలె, ఆవారు

# జమీన్ రైతు

ప్రచురణ : శుక్రవారం

సంవత్సర చందా రు 3

పల్లెల్లో ప్రతి టవున్ లందుం చాలును ఇదే.

సంపుటము 8 | శుక్రవారము 26-3-37 | సంచి 14

స్వప్నరేఖలు—1

## వ్యవసాయపశువుల మహాసభ.

సంజయుడు

(గతసంచిక తరువాయి.)

ఒకయువకుడు అగ్రాసనస్థ సభాపతికై వచ్చి కోమపూరితమైన వుపన్యాసం గావించింది.

సోదర సోదరీమణులారా!

ఇక్కడ చేరియుండే మన సహాయంలేకుండా [illegible] ప్రపంచం మునిగిపోయిందన్నమాటే. కాన మన మందరమనశక్తిని చూపెట్టాలె. మనమీద ప్రపంచం ఎంతవరకు ఆధారపడుంతో ఆందోళన చేయాలి. మనకష్టసుఖాలు పోగొట్టుకోవాలి.

ఈవుపన్యాసాంతం దిగువతీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

(1) శాసనసభాఎన్నికల్లో ఓటర్లు కాంగ్రెసుకు అఖండవిజయమును కలిగించినందులకు యీ మహాసభవారు అభినందించుచున్నారు.

(2) కిస్తుబాకీకిగాను పశువులను జమీందారీ నౌకరులు జులుంచేసి తోలుకొనిపోయి గడులపర్యంతము నిలబెట్టుట అక్రమము, అమానుషము గాన యిది చట్టరీత్యానివారించవలెను.

(3) ప్రతిగ్రామమందును నిర్ణీతరేఖాభూములను జమీందారులు వదలివేయవలెను. అట్లువదలనివారి [illegible] తొలగింపవలెను.

(4) [illegible] వృషాలను వృషభ [illegible] ప్రయోగించుట పశుద్రోహమాయ యిట్లుచేయుటకు నేరమని క్రిమినల్ ప్రొసీజరుకోడు సవరించవలెను.

(5) వివిధపశువుల కష్టముల గురించి విచారణజరిపి, ఒకరిపోర్టును తయారుచేసి శాసనసభ్యులకందరికిని పంపుటకును, శాసనసభలలో అవసరచట్టములు గావించుటకును అనుగుణ సభ్యులుగల ఉపసంఘము నిర్మించవలెను. ఉపసంఘసభ్యులను నామినేటుచేయుటకు సభాధ్యక్షునికి అధికారమివ్వబడినది. యీసభాధ్యక్షుడు ఆఉపసంఘమునకధ్యక్షుడుగ వుండును.

(6) శాసనసభలో మనకవసర చట్టములు గావించుటకు పోయినచో సహాయనిరాకరణం గావించవలెను.

## 2

## జస్టీసు పునరుద్ధారణ మహాసభ.

ఎన్నికలలానంతరం కర్మక్రతువులన్నీ అయిపోయి వాళ జస్టిసుపార్టీకి సంప్రోక్షణచేసి పునరుద్ధారణ చేయడానికి జస్టిసు పార్టీసభజరుపాలన్నారు. ఆహ్వానాలు కొందువందల మందికిపైగా పోయినా సభకు వచ్చింది 18 మందిమాత్రమే. సంఖ్య అను భవమైందని వాయిదావేసుకుంటే బాగుండుందని కొందరు వృద్ధసభ్యులు సలహాయిచ్చేరు. కాని యువకులంతా దీన్నిపాటించకూడదని అనటం మూలాన సభజరిగింది.

అందరికిని తెలిసినదేయున్నది. మనపార్టీని ప్రజద్రోహులుగా పూర్వము గతఎన్నికలలో మనకు యీ అవమానకరమైన ఓటమి సంభవించుటకు కారణములను చక్కగా తెలుసుకొనవలసియున్నది. వీటిని సవరించుకొనక మనము ఏమిచేసినను నిష్ప్రయోజనము. గానిసభ్యులు వారివారికి తోచినసలహాలను తెలుపవలెను, సభ్యులకు ఒక హెచ్చరిక గావించుచున్నాను. యీమహాసభలో జరుగు చర్యలుగురించి పత్రికావిలేఖరులకుగాని, యితరులకుగాని, ఎవ్వరును చెప్పకూడదు, అతిరహస్యముగా వుండవలెను.

ప్రథమం సర్ ఏ. పి. పాత్రోగారు వచ్చి జమీందార్ల నాయకత్వాన్ని తూర్పారపట్టుతూ [illegible]

జోస్యపు తులాభారం



[illegible]

బొబ్బిలిరాజాగారు జస్టిసుప్రతిష్ఠకోసరం ప్రజాభిమానాన్ని పోగొట్టుకొని, స్వయంప్రయాసలకోర్చి ఎంతోడబ్బు తగలేసుకొని, పార్టీకోసరం తనస్వంతజమీనుపై కన్నెత్తికూడాచూడకుండా రాత్రింబవళ్లు పనిచేశాడుకాబట్టి యీసభకు వారే అధ్యక్షస్థానమాక్రమించాలని రెడ్డిగారన్నారట. అంతట వెలవెలబోయిన ముఖాలమధ్య, కరతాళధ్వనులు మిన్నుముట్ట అధ్యక్షుడు సభనలంకరించి యిట్లు నాలుగుముక్కలు వినీవినపడకుండా పలికారు.

సభికులారా!

నేటి మహాసభ గావింపుటకు కారణము సభ్యులందరికీ [illegible]

నేను చెప్పబోవు అభిప్రాయాలు యీసభలో కొందరికి నచ్చకపోవచ్చు, ఆగ్రహం కలిగించవచ్చు కాని నా అనుభవపూర్వకంగా నాకుతోచిన విషయాలు మీకొద్దిమందికి ఆగ్రహం కలిగించుటవలనే కారణంతో చెప్పక మానినచో పార్టీకి మహా ద్రోహముచేసిన వాడనగుదునని తలంచి పార్టీ అభ్యుదయ ప్రధాన సంకల్పముగ భావించి చెప్ప సాహసించుచున్నాను. జమీందారులు మనపార్టీకి నాయకత్వం వహించ మొదలు పెట్టినప్పుడే ఆనాటినుంచే మనపార్టీకి క్షీణదశ ఆరంభమైంది. మరిన్ని బొబ్బిలిరాజాగారు నాయకత్వం ఆరంభించి నప్పటినుండి చీడపురుగు పట్టిన

పైరువలె నిర్మూలమైపోయింది. ఈజమీందారు ధనసంపత్తిని చూచి భ్రమసి పార్టీని వారి పాలనకప్పగించినాము. కాని పార్టీకోసరం వారుడబ్బు పెట్టలేదని నేచెప్పసాహసించను. కాని వారు పెట్టినఖర్చంతయు, చేసిన కృషియంతయు బూడిదలో పోసినపన్నీరు అయినది. జమీందారులనాయకత్వము తొలగాలని నేను యింతకుముందెన్నో మారులు సూచించియున్నాను. కాని నాసలహాను ఎవరును లక్ష్యపెట్టినవారు కారు. ఇతరకారణాలు కూడా చాలావున్నాయి. కాని యీ ముఖ్యమైనతొలగకుండావున్నంతకాలం యితరవాటినిగురించి ఎంతపనిచేసినా లాభంలేదు. కాన యీ ముఖ్యమైన విషయం గురించి సభ్యులు మెంబర్లు [illegible]

నాలోటివారుకొందరు రైతులకోరకై సంఘాలస్థాపించి రైతుకష్టనివారణకై ప్రయత్నించినవారుకొందరు గొప్పఆదర్శాలతో పార్టీలో చేరాము. రైతుసమస్యనుగురించి ప్రస్తావనవచ్చినప్పుడెల్లనూ యీజమీందారులు అడ్డువచ్చిరి.

జమీందారీలలో రైతులపడే బాధలు వర్ణనాతీతము. అందుచేత రైతుసమస్యల పరిష్కారానికి పూనుకుంటే తప్పకుండా నీడ్లవిప్లవం మాలోటివారు యిచ్చిన సలహాలు అరణ్యరోదనమై పోయినాయి. ఎస్టేటు ల్యాండాక్టు సవరణకు వచ్చినప్పుడు జమీందారులకు అనుకూలమైన విధాన మార్పులు గావించబడి రైతులకు నష్టం చేయబడింది. అందుచేత రైతులలో మా సాహోటి వారందరూకూడా దూరమైపోయిరి. ఈఎన్నికలలో జమీందార్లకు రైతులు చూపిన పరాభవములు, ప్రతిఘటన అపూర్వమైనది. వెంటనే రైతుకోర్కెల నామోదించి అమలుపరచడానికి జమీందారులు అంగీకరించి [illegible] ఆచరణయందు పెట్టుటకు ఆరంభించిన [illegible] రైతుల నందరిని మనవైపులాగుకొనగలము. కాంగ్రెసువారు శాసనసభల్లో కాలంపుచ్చేలోపు. కాన నీయవకాశానికి తగినట్లుగనే తక్షణమే యీకార్యానికి పూనుకొని జమీందారులు యిందుకు అంగీకరించడానికి వీలుచెప్పను. కాని పార్టీ క్షేమం కోరి యేశేటట్లయితే యిందుచేయక తప్పదు. ఈ విధానం చేపట్టాలమనిన పార్టీ నాయకులు తక్షణమే వదలుకొనవలె. ఇటువంటి పార్టీలో వుండదలచుకోలేదు పార్టీకి శ్రేయస్సు కాదు. మనపార్టీని వారి దుర్మార్గమైన బలిచేయడానికి కొందరున్నారేగాని, పార్టీకోసరం వారెవ్వరు నిలబడినారు, ఈవిషయం సభ్యులందరు ముఖ్యంగా గమనించాలి.

## గ్రామరైతు సంఘములకు హార్తాళము 1—4—37

నివితాలూకా

జమీన్ రైతు సంఘకార్యదర్శి విజ్ఞప్తి

---

యేప్రియల్ నెల 1 వేది నూతన రాజ్యాంగ విధానము అమలులోనికి వచ్చును. చిరకాలము నుండి మనము కోరుచున్నటువంటి కోరికకు వ్యతిరేకంగా యిదివరకంటె ప్రజలను అవమాన పరచు రాజ్యాంగ మొకదానిని తయారుచేసి మనలను బంధింపనున్నారు గాన దానిపట్ల మన అసమ్మతిని తెలుపుటకు ఆనాడు తాలూకా లోని ప్రతిగ్రామరైతులు యావన్మందియు అన్ని పనులు నిల్పివేసి హర్తాళము జరుపవలెను. యీ విషయమై పార్టీ భేదములులేక రైతాంగమంతయు విరివిగ ప్రచారం జరుపవలెనని రైతు సంఘము వారు తీర్మానించియున్నారు. గాన ప్రతిగ్రామం లోను పనులు నిల్పివేసి సాయంకాలం బహిరంగ సభలు జరిపి విషయమును ప్రజల కెరుకపరచి పరియవసానమును తాలూకా కార్యాలయమునకు పంపకోరెద.

### తీర్మానము

“చిరకాలంనుండి భారతీయులు స్వరాజ్యముకొరకు పడుచున్న బాధలకు ఫలితంగా నూతన రాజ్యాంగమను పేరిట ప్రసాదింపబోవు సంస్కరణలు భారతీయులకు నిరుపయోగ మేకాక హెచ్చుగా కష్టజీవుల (రైతులు కష్టాలు)కు మరింత అధ్వాన్నస్థితిలోనుంచ సర్ధమిచ్చుచున్నది గాన అట్టిరాజ్యాంగమును మేమెంతమాత్రము అంగీకరింపజాలము” అని తీర్మానించి వెంటనే మా రైతుసంఘ కార్యాలయమునకు తెలియజేయ కోరెద.

### రైతుసంఘముల అవశ్యకత.

మనరాష్ట్రములో జరిగిన యెన్నికలలో జమీందారీరైతులు ధైర్యంవహించి కాంగ్రెసును బలపరచి రైతాభివృద్ధికి భంగముకల్గించు జమీందారీ ముఠాను ఓడించి ధన్యులైరి. యిప్పుడు రైతుకు వ్యతిరేకముగా శాసనసభలో యేపార్టీయున్నా లేదు. యింతటితో పూర్తిఅయినదని రైతు లూరకుండక ప్రతిగ్రామమునందును రైతుసంఘము లేర్పరచి శాసనసభకు మనము పంపిన ప్రతినిధులకు మన కోరికల తెల్పుచుండినగాని మన అవసరములను వారు గుర్తెరుంగజాలరు. ఏప్రియల్ నెల మొదటనుండి శాసనసభలు ప్రారంభమవును. గానత్వరగ ప్రతిగ్రామ రైతుయువకులు యీతగా రైతు సంఘము లేర్పాటుచేయవలెను. సభ్యులను విరివిగా చేర్పించవలెను.

సభ్యులచేర్పు పుస్తకములు అన్నిఫిర్కాలకు అందజేసితిమి. చేరనివారు మాకార్యాలయమునకు తెలియజేసిన యివ్వగలవారము. వ్యవధితక్కువగా నున్నదిగాన రైతుసంఘములన్నియు చురుకుగా పని చేయవలెను. ప్రతిగ్రామ రైతుసంఘమువారు మొత్తము సభ్యులజాబితా, రు 0-2-0 చొప్పున రు సం॥ చందాలుచేయుచూ, 0-0-6 మాత్రం గ్రామ రైతుసంఘం వారుంచుకొని మిగతా 0-1-6 తాలూకాసంఘమునకు పంపవలెను. జిల్లా సంఘమునకు మేము పంపగలవారము. యువకులు పూర్తిగా పనిచేసి రైతులందరు సంఘ సభ్యులుగా చేయుటకు ప్రయత్నం చేయవలెను.

—గొర్రెపాటి వెంకటసుబ్బయ్య.
జనరల్ కార్యదర్శి.

---

## మంత్రుల టెండరు




### కాంగ్రెసు ప్రకటన

8 మంది మంత్రులు, ప్రెసిడెంటు కావాలె. వారివారి యోగ్యతా పత్రములు డిపాజిట్లతోటి మార్చి 31 లోపుల సాంబశివులవారిపేర అప్లికేషను పంపుకోవాలె. వివరాలు భాగవతుల సుబ్బరామయ్య గారి (విన చెముకు ఆఫీసు) వల్ల తెలుసుకోవచ్చును.

---

## నెల్లూరుముచ్చట్లు

విమర్శకుడు.

ఉత్తరబోర్డు సెక్రెటరి రాజేంద్రప్రసాదుగారు మున్సిపల్ కమీషనరుగా వస్తారనేటప్పటికి అ గుమాస్తాలంతా సంకెలు కట్టుకుంటున్నారట 6 గంటలకే షికారీపోవచ్చునని.

* * *

ఎలక్షనానంతరం ఒక కొత్తకారు ఊర్లపాళెం పాలెమునుండి నెల్లూరువైపు వచ్చిందట. దాని అందచందాలకు ముగ్ధుడై మహారాజకుమార్ గారు దాని పుట్టుపూర్వోత్తరాలు విచారించడానికి రన్న అధ్యక్షతక్రింద ఒక కమీషన్ నియమిస్తారని కందుకూర్లో మేస్త్రీసుబ్బయ్య అంటున్నాడు.

* * *

తెనాల్లుడు తూపిలి సుబ్బరామిరెడ్డి ఓటూ కూడా ఎల్లనెల్లైలో వేయించనేరని అఖండపలుకుబడి గల తిరుమూరు వరదారెడ్డిగారికి ఎలక్షన్ పరివారాలకిచ్చిన కంటెగుళ్లం ఎల్లనెల్లైలో ఓట్లు వేయించలేదనే కోపంతో కాబోలు! సుందర రామిరెడ్డిగారి కొత్తబండిని విరగ్గొట్టి గాయం కూడా—

* * *

ఈగుళ్లం ఎవరికి చెందాలనే లాపాయింటు తేలక జడ్జిమెంటుకోసం గొట్టికాటి వెంకటసామి రెడ్డికి రిఫర్ చేశారట.

* * *

అన్నాసామయ్యర్ గారు రాజాగారి వకీలుగా నియమింపబడడం కృష్ణరావు పంతులవారికి తెలియదని సమర్థిస్తాడు విశ్వనాథరావుగారు.

* * *

అత్తివరం యుద్ధంలో ఆరితేరిన యోధాగ్రేసరులంతా కోటపోలూరు కంటోన్మెంటుకు ట్రాన్సఫరుచేస్తున్నాడు జనరల్ ఫ్రాంకో సేనాని.

* * *

కరబల్లవోలుమీద పెట్టిన రెండుకేసుల్లో చాకొక్క ముద్దాయి పరంపదం పోయినారు. ఇందులో ఒకరికి చనిపోయిన తర్వాత వారంటు వస్తేను విగ్రహం శ్రీనివాసాచార్యులవారికి రిఫరు చేశారట వాట్టుపట్టి జారీచేయించమని. కోటపోలూరుమీద రెండుకేసులు మాత్రమే యిప్పటికి పెట్టబడింది.

* * *

రాజాగారి కాలేజీ కమిటీలో బి. ఎ. కి తక్కువ చదివినవారుండకూడదని ప్యాసుచేశారట కమిటీవారు. ఎ. సి. ని రాకుండా చేయడానికేన్నీ, సుబోధినిని తొలగించడానికి చేసినఎత్తుంటారు. ఔను! కన్నుకొడిచెవుల్లను కడతొలగించడమే ఉత్తమంగదూ!

* * *

కొండప్పగారి హాస్పిటాని ఏలాంటిదో కాని క్రుప్తిగా ఆపాయింటుచేసి నెలవెళ్లకముందే బంగారమంటి బుర్రా వెంకటసుబ్బారెడ్డిగారు దివంగతులైనారు గండవరంలో.

* * *

దక్షిణ బోర్డుగారూ! ఆ రాపూరు పెంబర్తి రోడ్డును ఈ సంవత్సరమైనా కంకర వేయిస్తారా?

* * *

రాపూరు మదేలినాన్నాటు సంగతేమి? ఏప్రెలు 15 లోపల ప్రభుత్వానికి తెల్పకపోతే యీ సంవత్సరంకూడా మున్నే. బొల్లు బాలగారు నీమీద నిందెయ్యడానికి చూస్తున్నారు. జాగ్రత్త! కొంచం అడుగు కదిలించండి.

* * *

సిద్ధవరం ఉప్పుకాల్వలో ఒక బల్లకట్టు వేయిస్తావా? ఈశ్వరనామ సంవత్సరంలో నైనా.

* * *

వెన్నెలకంటి రాఘవయ్యగారు సెక్రటరీగా రాజీనామా పెట్టడం, రామచంద్రారెడ్డిగారు ప్రెసిడెంటుగా రాజీనామా పెట్టడం ప్రజలకు ఏమీ అర్థంగాని అగోరామయ పంచాంగం.

* * *

రాఘవయ్యగారు మంచు స్థిరత్వాన్ని కనుక్కొని తర్వాత ఏ ఉద్యమంలోనైనా కాలుపెడితే బాగుంటుందేమో నంటారు సోషలిస్టులు.

* * *

హోటపురం సక్కాలు ఏప్రెలులో ఎన్నిక వస్తుంది. మాలకొండారెడ్డిగారు నిలస్తారని వదంతి.

* * *

దక్షిణబోర్డు వైస్ప్రెసిడెంటు ఎలక్షన్ 30 తేది జరుగుతుందట. కలిబోసినా ఉట్టివంక జూచే మా నారాయణరెడ్డిగారు ఏపాటు పాడతారో! నారన్నా! ఈమారైనా తప్పటడుగు వెయ్యొద్దు; నామాట విను.

* * *

మిస్టర్ తిరుమూరు వరదారెడ్డిగారూ! కన్లూరు కోడెనాక్షమీద కళ్లెర్రజేస్తున్నారేమి! మా నాన్న క్షేత్రాగవతాని కందుకూ నూతిరిమాపాలు గోయిడ్డి లేదే! నీతీట నీవు గోక్కోరాదూ!

# జమీన్ రైతు


## నమ్ము, నమ్మకపో

చిత్రగుప్తుడు.

పల్లీయ పత్రికల కేమాటనూ కాలేని, రఘునాథశాస్త్రి కానీ, మండికేని కరణాలు కారెని ప్రబలంగా ఉన్నారు. అయ్యంగారి జోస్యంగూడ తప్పదంటున్నారు. చివరకు ఏమౌనో!

* * *

ఉద్యోగం దొరక్కపోతేమాత్రం తన పత్రికల్లో ఒకదాన్ని ద్వైవారపత్రికగా నడిపి కాంగ్రెసుకంతా కీడుమూడు తెస్తారని లక్ష్మయ్య అంటున్నారు.

* * *

వేసవికాలమంతా రామతీర్థపు సహారా యడారిల్లో నివాసమని గోవిందయ్య చెంటువాడంటున్నారు.

* * *

కాంగ్రెసువారు అధిక్యాలకు చాలాసేపు ఆ మంత్రిపీఠాల్లో కూర్చోలేరని, త్వరగా ఎన్నికలొస్తయి గాబట్టి కంపసముద్రపు ఓటర్లకాలీలాని ప్పుడే మొదలు పెడతారని చెప్తున్నా రుదంటున్నారు.

* * *

ఇటలీదేశంలో బుట్టినా పియరి అనే ఆమె 1864 సంII నుండి ఒకటే నిద్రపోతున్నది. అప్పుడప్పుడు ఎప్పుడో నిద్ర మెలకువ వచ్చునట.

* * *

[illegible]లో ఒకలక్ష సంవత్సరములనాటి మనిషి బ్రెయిన్ పదిలపరచబడియున్నది.

* * *

బ్రిటన్‌లో కోడిపందెములు నిషేధింపబడినప్పటికిని కంబర్లండు, వెస్టుమోర్లాండు ప్రదేశాల్లో అధికమౌచున్నవి.

* * *

సంయుక్త పరగణాలలో ఒకదూడ 4 చెవులు కలిగి ప్రతి మోకాలిదగ్గర మనిషిచేయివలె వేరే యింకొక కాలు పొడుచుకొనివచ్చియుండిన కాళ్లున్నా, కోతిమొఖము కలిగిన ఒక ఆవుదూడ పుట్టెను.

* * *

అమెరికాలో న్యూయార్కు నగరంలో ఒక స్త్రీ వివాహమునకుముందే కిడ్నీసు బాధ్యము కలిగియుండుటవలన భర్తకును బిడ్డకును అబాధ్యము సంప్రాప్తించెను. ఈబాధ్య నివారణకొరకై ఆమె [illegible] చేయించుకొనుటకు నిరాకరించుటచేత [illegible]సువారు అరెస్టుచేసిరి.

* * *

[illegible]దేశాల్లో బిడ్డలతండ్రి యెవరని నిర్ణ[illegible] వైద్యులు పిల్లలరక్తమును పరిశోధించ[illegible]

* * *

[illegible]ద్వారా మందులనిచ్చిం[illegible] ఇంగ్లాండు వైద్యులు కని[illegible]

[illegible]

## బహిరంగలేఖ

శ్రీసకలసకలగుణ సంపన్నులైన మహామహుల సమానధీరులైన రాజమాన్య రాజశ్రీలకులైన మహారాజరాజశ్రీ సయిదాపురం వెంకటసుబ్బయ్య గారి పాదపద్మముల సన్నిధికి—

తమపాదదాసులు విన్నపయోగ్యములు. అయ్యా! తమరిని స్వార్థరహితులనుకొని తమకు కొన్ని అధికారముల నిచ్చాం. తమరు గ్రామమునకు సౌకర్యముల నేర్పరుస్తారని నమ్మినందుకు ప్రయోజనం లేకపోవడమేగాక 20-2-37 తేది జరిగిన కౌన్సిలు యెలక్షనులో తమమిత్రులు బాలయ్యపమిటి గ్రామ వాస్తవ్యులు సుబ్బరావుగార్ల యేకమై దేవాలయాల పాటుపడుచున్న కాంగ్రెసు మహాసముద్రమునకు యెదురు తిరుక్కొన్నారు. తెల్లికలపడ్డారు. ప్రజలెల్లరు నవ్విపోయ్యారు. అట్టి తమరే యిప్పుడు

## పునర్వివాహం-వెంకటగిరి

కడపజిల్లా సంద్రపల్లె, భూపాలెం వెంకటుచలపతిశెట్టిగారికి, జోలేపల్లి రామిశెట్టి రాఘవయ్యశెట్టిగారి కుమార్తె చిII సౌII రామమ్మను యిచ్చి మార్చి 21 తేది వెంకటగిరిలో కన్యాపునర్వివాహము అతివైభవంగా జరుపబడినది. ఈవివాహమునకు పలువురుపెద్దలు వచ్చిరి. వైశ్యులెల్లరు విచ్చేసి వేదోక్తవిధిగా కార్యం నిర్వర్తించిరి. పారప్రముఖులు కాంగ్రెసు పెద్దలుగూడ వచ్చిరి. ఈ గ్రామమున వైశ్యులలో సంస్కరణ వివాహం యిదే ప్రథమం కావున చాలా ఉత్సాహముతో, పట్టుదలతో నిర్వహించిరి. వివాహానంతరం [illegible]వంతం గుప్తగారు వితంతోద్వాహ అవసరాలగూర్చి యుక్తియుక్తంగా ఉపన్యసించిరి.

(ఒ. వి.)

## కాంగ్రెసు హరికథలు
## నెల్లూరు.

ఇదివరలో ఎసెంబ్లీఎన్నికలందు కావలి, గూడూరు డివిజనులలో ఎలెక్షను హరికథా కాలక్షేపములు జరిపిన గుంటూరుజిల్లా వాస్తవ్యులగు శ్రీయుత రావిపాటి కామేశ్వరరావు ప్రస్తుతము ఈ జిల్లాప్రముఖుల ఆహ్వానముపై ఇచ్చటికి వచ్చి కోవూరు నెల్లూరు తాలూకాలయందు హరికథాకాలక్షేపములు జరుపుచున్నారు. ఇదివరకు చెప్పుచున్న "ఎసెంబ్లీఎలెక్షను" తోపాటు ఇటీవల జరిగిన ఎలెక్షనుగూడ "రుక్మిణీకల్యాణము" (ఓటుకన్యా వివాహము,) "దుర్యోధన పరాభవము" (జస్టిసుపరాజయము) అను క్రొత్తహరికథలనుగూడ తయారుచేసియున్నారు. కావున హరికథాకాలక్షేపములు జరిపించుకొనగోరువారు తమ అడ్రసుతో మాకువ్రాసినవివరములు బడయగలరు.

జమీన్‌రైతు ఆఫీసు,
నెల్లూరు.

## ఆటల్లోగూడా కాంగ్రెసే!



"జస్టీస్‌పార్టీ మాకొద్దూ—
పీపిల్సుపార్టీ మాకొద్దూ—
ప్రజామిత్ర మాకొద్దూ—
కాంగ్రెస్‌పార్టీ కావాలె—
కర్షకబాధలు తొలగాలె."

వెల సరసము! ఫల మధికము!!

## కథాచిత్ర పటములు.

ఈచిత్ర పటములు అన్నివిధములైన పాఠశాలల ఉపాధ్యాయులకు యుపయోగింపుచున్నవి. బాలబాలికలకు పాఠములను బోధించునపుడు ఉపాధ్యాయుడు పటములనుచూపి ఉత్తరములను రాబట్టుటకు బాలురు కథను తెలుసుకొని వారే వీటిని చెప్పగలుగుటకు ఈ చిత్రపటములు మిక్కిలిఅనుకూలముగుచున్నవి. ఉపాధ్యాయుని వాక్ప్రసంగమును రక్షించగల శక్తి యీ చిత్రములకుగలవు. పాఠశాలలయందు యిప్పటికాలపు సిలబస్సు ననుసరించి చిత్రలేఖ ఉపాధ్యాయునిచే తయారుచేయబడినవి. ఒక్కొక్క కథకు నాలుగుభాగములుగా చిత్రములను చిత్రించి అందులోనే నీతిపద్యములు తెలుగున, నీతివాక్యములు ఆంగ్లమున, అరవమునకూడా వ్రాయబడి చూచుటకు సొంపుగాను, నేర్చుకొనుటకు సులభముగాను చిత్రించబడియున్నవి. పలువురు పాఠశాలాధికారులు వీటికి యోగ్యతాపత్రముల నొసగియున్నారు. పలుచోట్ల ఉపాధ్యాయులు తమ బడులయందు ఈ చిత్రపటములను ఉపయోగించుటను పాఠశాలాధికారులు చూచి "పిల్లలకు నీతులను నేర్పుటలో యీ చిత్రములు బాగుగాయున్నవని" తెలిపి ఈ చిత్రమున్న బడులకు ఎక్కువలాభమును కలిగించుచున్నారు. వీటియుపయోగము చెప్పనలవికాదు. ఈ చిత్రములు కాపీరైటు కాబడి అనుమతి పొందియున్నవి. తెప్పించిచూచిన మీదియుపయోగము మీకే తెలియగలదు.

త్వరపడుడు! వెలసరసము!! ఫలమధికము!!

సెట్టు 1-కి 12 పటములు వెల రూ 0-9-0

తపాలాచార్జి ప్రత్యేకము.

వ్యాపారస్థులకు 12 సెట్లకుపైనకొనువారికి సెట్టు 1-కి 12 పటములు వెల రూ 0-8-0.

అడ్రసు:—
యస్. శేషయ్య,
పబ్లిషర్,
దర్గామిట్ట, కాళహస్తి,
చిత్తూరు జిల్లా.

మా గ్రామంలో జరుగబోవు హారిస్టుపంచాయతీ యెలక్షనులో మెంబరై తదనంతరం ప్రెసిడెంటే కావాలని నాలుకచప్పరిస్తూ రాత్రింబగల్లు ఘోరమగు తపస్సుచేయుచున్నట్లు తమ గుసగుసలవల్ల మాకు తెలియుచున్నది. తమకథ కన్నులారగాంచిన మేము ఎట్లూరకుండగలము. తమవంటి ఘనులు యిట్లెగబ్రాగుట మాపూర్వజన్మ కర్మమేకదూ! పిర్గోట్లు పిర్గోట్లు. గాన తమపాదదాసుల మన వాలకించి యిందులో పాల్గొనక ప్రజలసౌకర్యమునకై పాటుపడువారికి తోడ్పడి తమ గౌరవమును స్థిరస్థాయిగ నిల్పుకొందురని మా ప్రార్థన—

—సైదాపురం గ్రామవాసి.

## జమీందారుని జైలుకుపంపుట.

రామనాథ ఠాకూర్ అను జమీందారుకు 83 గ్రామములు కలవు. ఇతనిపై పన్ను బాకీకిగాను [illegible]యా జమీందారుని పొందియుండిన డిక్రీ [illegible] పెట్టి జైలుకు పంపిరి.

## వెంకటగిరి
## గుడ్డిదర్బారులో.

పొలూరు తాలూకాలో కోదండరామస్వామి ఉభయం అనే అక్రమపన్ను 1932 సంII రాజీలో రద్దుచేశారు. తిరుగా యిప్పుడు వసూలుచేస్తున్నారని తెలుస్తున్నది. రైతులు అట్టి అక్రమ పన్నును కట్టకూడదని హెచ్చరించుచున్నాను.

—అధ్యక్షుడు.

వె. జ. జ. రై. సంఘము.

## దక్కన్ వైశ్యపత్రిక.

హైదరాబాదులో నెల్లూరు పురమునుండి ఒకపక్షపత్రిక వెలువడనున్నది. దీనికి సంపాదకులు జన్నాబత్తుల సుబ్బరాయుడు ప్రసిద్ధాంతిగారు. ప్రతినెల 8-10 తేదులందు ప్రచురింపబడుచుండును. ప్రథమసంచిక ఏప్రిల్ నెల 8 తేది బయలుదేరును.


[illegible] and Editor—N V. Rama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk Nellore